ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, ఆగస్టు 24, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-


# ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్ట్



**మహ్మద్ ప్రవక్తను కించపరిచే వ్యాఖ్యలతో వీడియో**

**యూట్యూబ్ చానల్‌లో అప్‌లోడ్.. గంటలోనే వైరల్**

**పాతబస్తీలో తీవ్ర నిరసనలు.. ముస్లింల ఆగ్రహం**

**పలు పీఎసలలో పెద్ద ఎత్తున కేసులు నమోదు**

**రాజాసింగ్ అరెస్టు.. కోర్టు వద్ద ఉద్రిక్తత.. రిమాండ్**

**రాజాసింగ్‌ను సస్పెండ్ చేసిన పార్టీ అధిష్ఠానం**

**బీజేపీ నుంచి ఎందుకు బహిష్కరించకూడదో సెప్టెంబరు 2లోగా చెప్పాలంటూ షోకాజ్ నోటీసు**

**ధర్మం కోసం పోరాడతూనే ఉంటా: రాజాసింగ్**

**త్వరలో మరో వీడియో విడుదల చేస్తానని వెల్లడి**

హైదరాబాద్ : బీజేపీ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్.. మహ్మద్ ప్రవక్తపై, ఇస్లాం మతంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం కావడం.. పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరిచారు. కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండు విధించింది. అయితే.. పోలీసులు ఆయన అరెస్టులో నిబంధనలు పాటించలేదంటూ రాజాసింగ్ న్యాయవాది కోర్టు దృష్టికి తేవడంతో.. న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. మరోవైపు.. రాజాసింగ్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతుండడం, నిరసనల సెగ ఢిల్లీ దాకా తాకడంతో బీజేపీ అప్రమత్తమైంది. ఆయన్ను పార్టీ బాధ్యతల నుంచి తప్పించడమే కాక సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. వివాదాస్పద స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారూఖీ షో తెలంగాణలో జరిగితే.. ఈ నెల 22న తాను చేసే పనికి ఇబ్బంది తప్పదంటూ రాజాసింగ్ ఇటీవల హెచ్చరించిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి మరీ ఫారూఖీ షో జరగడానికి సహకరించడంతో రాజాసింగ్ అన్నంతపనీ చేశారు.

**రాజాసింగ్‌అరెస్ట్**

మునావర్ ఫారూఖీపై విమర్శలతోపాటు.. ముస్లింలను రెచ్చగొట్టేలా మహ్మద్ ప్రవక్తను ఉద్దేశించి, మతపరమైన వ్యాఖ్యలతో 10.27 నిమిషాల వీడియో చేసి తన యూట్యూబ్ చానల్‌లో అప్‌లోడ్ చేశారు. గంట వ్యవధిలోనే ఆ వీడియో విపరీతంగా వైరల్ అయింది. దీంతో.. ముస్లింలు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిమిషాల వ్యవధిలో పాతనగరంలోని పలు కూడళ్లలో నిరసనలు చేపట్టారు. రాజాసింగ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ సోమవారం అర్ధరాత్రి.. డబీర్‌పురా, మీర్‌చౌక్, భవానీ నగర్, బహదూర్‌పురా, నాంపల్లి పోలీస్ స్టేషన్ల ముందు ఆందోళనలకు దిగారు. వివిధ పీఎసలలో మజ్లిస్ నేతలు, కార్యకర్తలతో పాటు స్థానికులు సైతం ఫిర్యాదులు చేశారు. తెల్లవారుజామున 4గంటల సమయంలో డబీర్‌పురా పీఎసకు చేరుకున్న మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాలా.. అక్కడ వందల సంఖ్యలో ఉన్న నిరసనకారులను వారిస్తూ పీఎసలో ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత సీపీ కార్యాలయానికి చేరుకున్న మజ్లిస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు రాజాసింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అయితే.. మంగళ్‌హాట్‌లో ఖాదిర్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు రాజాసింగ్‌పై ఐదు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు చర్యలు ప్రారంభించారు. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో.. టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలిసి పోలీసులు రాజాసింగ్ ఇంటివద్దకు చేరుకుని అరెస్టు చేసి బొల్లారం పోలీసస్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం మూడున్నర దాకా ఆయన్ను పీఎసలోనే ఉంచి.. మీడియాను లోపలికి రాకుండా అడ్డుకున్నారు. కాగా.. రాజాసింగ్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు వస్తున్నారన్న వార్త తెలియగానే బీజేపీ కార్యకర్తలు, రాజాసింగ్ అభిమానులు, అనుచరులు పెద్ద ఎత్తున ఆయన ఇంటికి చేరుకునే ప్రయత్నం చేశారుగానీ.. పోలీసులు వారిని మంగళ్‌హాట్ ప్రధాన రహదారిలోనే అడ్డుకున్నారు. అలాగే.. రాజాసింగ్ అరెస్టు నేపథ్యంలో ఆయన అభిమానులు ఎలాంటి ఆందోళనలూ చేయకుండా గోషామహల్, మంగళ్‌హాట్, దత్తాత్రేయనగర్, బేగంబజార్, గన్‌ఫౌండ్రీ, జాంబాగ్ ప్రాంతాల్లో ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజాసింగ్ వీడియోతో ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ఆ వీడియో తొలగించాలన్న పోలీసుల అభ్యర్థన మేరకు యూట్యూబ్ దాన్ని తొలగించింది.



## యాత్రకు బ్రేక్.. బండి సంజయ్ అరెస్ట్

వరంగల్ : రాష్ట్ర రాజధానిలో బీజేపీ నేతలపై టీఆర్ఎస్ దాడి, పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ 'ధర్మదీక్ష' చేసేందుకు సిద్ధమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రజాసంగ్రామ యాత్రలో ఉన్న సంజయ్.. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పాంనూరులో ఏర్పాటు చేసిన శిబిరం వద్ద మంగళవారం బస్సులో నుంచి కిందకు దిగుతున్న సమయంలో పోలీసులు ఆయన్ను చుట్టుముట్టారు. ప్రజాసంగ్రామ యాత్రకు అనుమతి లేదని, రెచ్చగొట్టే ప్రసంగాలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని, వీటితో పాటు ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ముందుజాగ్రత్తగా అదుపులోకి తీసుకుంటున్నామని చెప్పారు. పోలీసుల తీరుపై సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిర్వహిస్తున్న ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికే తీరని మచ్చ అని వ్యాఖ్యానించారు. బీజేపీ కార్యకర్తల తీవ్ర ప్రతిఘటనల మధ్య సంజయ్‌ను పోలీసులు బలవంతంగా తమ వాహనంలోకి ఎక్కించారు. పోలీసులతో జరిగిన తోపులాటలో జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి కాలికి గాయం అయ్యింది. బీజేపీ కార్యకర్తలు ఎక్కడికక్కడ అడ్డుపడుతున్నా.. వారిని పక్కకు తప్పిస్తూ సంజయ్‌ను నేరుగా కరీంనగర్‌కు తీసుకువెళ్లి గృహ నిర్బంధంలో ఉంచారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ పాదయాత్రను ఆపే ప్రసక్తే లేదని, పోలీసులు ఎక్కడ పాదయాత్రను అడ్డుకున్నారో.. అక్కడి నుండే మళ్లీ మొదలుపెడతానని సంజయ్ కరీంనగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. బుధవారం నిరసనలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసం వద్ద జరిగిన ఘటన నేపథ్యంలో బీజేపీ నేతలపై అక్రమ కేసులు, టీఆర్ఎస్ దాడిపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబం సాగిస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా స్టేషన్‌ఘన్‌పూర్ శివారు పాంనూరు వద్ద ఏర్పాటుచేసిన శిబిరం వద్ద ధర్మదీక్ష చేయనున్నట్టు ప్రకటించారు. మరోవైపు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పాటు మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా బండి ప్రసంగాలు చేశారంటూ టీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం జాఫర్‌గఢ్ మండలం ఉప్పుగల్‌లో బీజేపీ యాత్రను అడ్డుకునేలా గులాబీ సేన ప్లాన్ చేసింది. జెడ్పీ చైర్మన్, పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, నన్నపనేని నరేందర్‌తో పాటు ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన వెయ్యిమందికి పైగా టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆ గ్రామంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో నల్ల బ్యాడ్జీలను ధరించి ఒక్కసారిగా రోడ్డెక్కారు. పాంనూరులోని ప్రజాసంగ్రామ యాత్ర శిబిరం వద్దకు టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు వస్తారనే ముందస్తు హెచ్చరికలతో పోలీసులు ఉప్పుగల్ శివారులోనే వారిని నిలువరించారు. కాగా విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేస్తున్నారని, ముందస్తు సమాచారం లేకుండా ధర్మదీక్షకు పూనుకున్నారంటూ కేసు నమోదుచేసిన స్టేషన్‌ఘన్‌పూర్ పోలీసులు... ఖబండిని అదుపులోకి తీసుకుని కరీంనగర్‌కు తీసుకువెళ్లారు.

## ఫిబ్రవరిలో బయో ఏషియా సదస్సు: కేటీఆర్



**హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "బయో ఏషియా" సదస్సు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్నట్లు మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించారు. 2023 సంవత్సరానికి గాను ఫిబ్రవరి 24 -26వ తేదీల్లో 20వ బయో ఏషియా సదస్సు నిర్వహించనున్నారు. 'అడ్వాన్సింగ్ ఫర్ వన్: షేపింగ్ ద నెక్స్‌ట్ జనరేషన్ ఆఫ్ హ్యూమనైజ్డ్ హెల్త్ కేర్' ఇతివృత్తంగా సాగుతుందని మంత్రి తెలిపారు.**

## కేసీఆర్‌వి దిగజారుడు రాజకీయాలు



హైదరాబాద్: రాష్ట్రంలో నిరంకుశ టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. సంజయ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లా డుతూ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికే తెలంగాణను పాలించే హక్కు ఉన్నట్లు వ్యవహరిస్తున్న తీరు గర్హనీయమన్నారు. రూ. 2 లక్షల కోట్ల విలువైన దళితబంధు పథకాన్ని ప్రకటించినా హుజూరాబాద్ ప్రజలు సీఎం కేసీఆర్ అహంకారాన్ని ఓడించారనే విష యాన్ని మర్చిపోయినట్లున్నారని ఎద్దేవా చేశారు.

## ప్రముఖ న్యాయ కోవిదుడు సత్తి వెంకట్‌రెడ్డి కన్నుమూత

### నేడు మహాప్రస్థానంలో అంత్యక్రియలు



**హైదరాబాద్: ప్రముఖ న్యాయ కోవిదుడు, మాజీ అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది సత్తి వెంకట్‌రెడ్డి కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయన వయస్సు 97 సంవత్సరాలు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నా రు. వెంకట్‌రెడ్డి అంత్యక్రియలు బుధవారం సా యంత్రం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో నిర్వహించనున్నారు. సత్తి వెంకట్‌రెడ్డి స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా, కవిటం గ్రామం.**

# బండి పాదయాత్రకు అనుమతివ్వాలి

## భద్రత కల్పించేలా డీజీపీని ఆదేశించాలని గవర్నర్‌కు బీజేపీ విజ్ఞప్తి



హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రను కొనసాగించేందుకు అనుమతించడంతో పాటు, భద్రత కల్పించేలా రాష్ట్ర పోలీసు శాఖను ఆదేశించాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను బీజేపీ నేతలు కోరారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేసింది. బండి సంజయ్ అరెస్టు, యాత్ర అడ్డగింతకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. జనగాంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కుట్రపన్ని, ప్రజా సంగ్రామ యాత్రపై చేసిన దాడి, హైదరాబాద్‌లో సోమవారం బీజేపీ కార్యకర్తలపై పోలీసులు, టీఆర్ఎస్ కార్యకర్తలు జరిపిన దాడిపైనా విచారణ జరిపించాలని కోరారు. బండిసంజయ్ పాదయాత్ర సందర్భంగా రెచ్చగొట్టేందుకు టీఆర్ఎస్ ఎంతగా ప్రయత్నించినా, బీజేపీ కార్యకర్తలు సంయమనం పాటించారని తెలిపారు. జనగాం జిల్లా దేవరుప్పలలో, గద్వాలలో టీఆర్ఎస్ కార్యకర్తలు దాడులు చేశారని వివరించారు. లిక్కర్ స్కాం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కవిత ఇంటి ముందు ధర్నా చేస్తున్న బీజేపీ కార్యకర్తలపై టీఆర్ఎస్ గూండాలు జరిపిన దాడిలో పలువురు కార్యకర్తలకు గాయాలయ్యాయని గవర్నర్‌కు తెలిపారు. ప్రజాసంగ్రామ యాత్రపై దాడి చేసేందుకు 4 నుంచి 5 వేల మందిని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమీకరించినట్టు సమాచారం ఉందని, యాత్రకు వస్తున్న బీజేపీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారని పేర్కొన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యే రఘునందన్ రావు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీలు విజయశాంతి, వివేక్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఉన్నారు.


**విలేకరులుగా పని చేయాలని అనుకుంటున్నారా?**

ఎందుకు ఆలస్యం... మీకు వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
మీ ప్రాంత సమస్యల పై అవగాహన ఉండి,
ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో మల్చగలితే చాలు...మీరే వార్త మిర్రర్ విలేకరులు

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్
నెట్ వర్క్ ఇంచార్జీ
9949222450

# ముడుపులు తీసుకోవడంలో సిద్ధహస్తురాలు కవిత

## 8 ఏళ్లలో 300 కోట్ల భవనాలు ఎలా వచ్చాయి?
## ఇక్కడ దందాలో కవిత పేరు...
## టిఆర్ఎస్ నేతలకు ఎందుకంత ఉలికిపాటు
## ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్



హైదరాబాద్, వార్త మిర్రర్ : కాదేదీ కవితకనర్హం అని శ్రీశ్రీ అన్నాడు.. కాదేదీ అవినీతికనర్హం అని కవితమ్మ అంటోంది.. డబ్బు ఏ రూపాన వచ్చిన తీసుకునేందుకు కవితమ్మ సిద్ధం అన్నట్లుంది పరిస్థితి అని ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ విమర్శించారు. త్రిబుల్ బెడ్ రూమ్ లో ఉండే కవితమ్మకు ఈ ఎనిమిదేండ్లలో రూ. 300 కోట్ల విలువచేసే భవనాలు ఎట్లావచ్చాయి?? బెంగళూరు డాలర్స్ కాలనీ భవంతులు ఎలా వచ్చాయి? వందల కోట్ల ఆస్తుల ఎక్కడికెళ్లి వచ్చాయి?? అని ప్రశ్నించారు. ఢిల్లీలో మధుయాష్కి మీడియాతో మాట్లాడుతూ... కవితమ్మ ముడుపులు తీసుకోవడం సిద్ధహస్తురాలని నిజామాబాద్ ప్రజలతో సహా తెలంగాణ తెలుసు. కవితకు దుబాయిలో, అమెరికాలో దందాలున్నట్లు గతంలో మేము విన్నాం.. ఇప్పుడు ఢిల్లీ స్థాయిలో లిక్కర్ దందా గురించి చూస్తున్నాం. లిక్కర్ దందాలో కవిత పేరు బయటకు రాగానే టీఆర్ఎస్ నాయకులు ఎందుకంత ఉలిక్కి పడుతున్నారు? లిక్కర్ దందా నుంచి చీకోటి క్యాసినో దందా వరకూ టీఆర్ఎస్ నాయకలు పాత్ర ఉంది. బాహుబలి మొదటి పార్ట్ బ్లాక్ మనీలో కేటీఆర్, కవితకు వాటాలున్నట్లు వార్తలు వచ్చాయి. ఇసుక దందాలో కేటీఆర్ పాత్ర అందరికీ తెలిసిందే. టీఆర్ఎస్ పార్టీ నాయకుల బ్రోకర్లు, లూటర్లు, చీటర్లుగా మారిపోయి.. ల్యాండ్ మాఫియా, శాండ్ మాఫియా, లిక్కర్ మాఫియాలో వాటాలు తింటున్నారు. గతంలో పాకిస్తాన్ లో 10 పర్సెంట్ ప్రభుత్వం ఉండేది, కర్నాటకలోని బీజేపీ ప్రభుత్వం 40 పర్సెంట్ ప్రభుత్వాంగా ఉంది. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఆరు పర్సెంట్ తో మొదలై 30 పర్సెంట్ కమీషన్ కానీ 50 శాతం వాటా అన్న పరిస్థితికి వచ్చింది. రాష్ట్ర సమితి రాబందులు తెలంగాణను అడ్డగోలుగా దోచేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో రూ. 150 కోట్ల అవినీతిలో, ఎల్1కు కమీషన్ పెంచడంలో, మూతపడ్డ డిస్టిలరీని తెరిపించడంలో కవిత పాత్ర, ఆమె బినామీగా ఉన్న గంద్ర ప్రేమ్ సాగర్ పై పూర్తిస్థాయిలో సీబీఐ, ఈడీ విచారణ జరిపించాలి. గతంలో పద్మాలయా స్టూడియోస్ కు ఇచ్చిన భూములను ఫీనిక్స్ సంస్థకు గోల్ఫ్ కోర్స్ గా మార్చుకునేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈ వ్యవహారం వెనుక కవితమ్మ పాత్ర ఉంది. కవితమ్మ జాగ్రుతికి ఫీనిక్స్ రూ. 5 లక్షల చెక్కు ఇచ్చారు. ఫీనిక్స్ సంస్థలో కవితమ్మ లావాదేవీలు చాలా ఉన్నాయి. హైదరాబాద్ లో బీరు మేనిఫ్యాక్చరింగ్ డిస్టలరీలు ఇవ్వడంలో తారక రామారావు బామ్మర్దుల పాత్ర ఎంత ఉందనేదానిపై ఆర్థిక మంత్రి హరీష్ చెప్పాలి. పద్మాలయా స్టూడియోస్, ఐఎంజీ భూములపై వేసిన కేసులు ఏమయ్యాయో హరీష్ రావు చెప్పాలి. ముదనష్టపు చంద్రశేఖర్ రావు పాలనలో రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఆఖిరకి పోలీసు ఇన్ స్పెక్టర్లు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది కేసీఆర్ సాధించిన ఘనత. ఆంధ్రప్రదేశ్ కు చెందిన పోలవరం కాంట్రాక్టర్ కు డబ్బులు రావడం లేదని కవితమ్మ గతంలో ధర్నాలు చేసింది.. తెలంగాణకు చెందిన కవితకు పోలవరంతో కాంట్రాక్టర్ తో ఏమి సంబంధం? గురుకుల్ భూముల విషయంపై నేడు కవితమ్మ ఎందుకు మాట్లాడడం లేదు? ఎక్కడ చీకటి దందాలు, చిక్కోటి క్యాసినో దందాలు జరిగినా.. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబ సభ్యుల పాత్ర వెలుగులోకి వస్తోంది. బయట ప్రపంచానికి చెట్లు నాటుతున్నట్లు కనిపిస్తున్న చెట్ల సంతోష్.. ఆల్కాహాల్ సంస్థలతో కలిసి చిన్నపిల్లలకు ఇష్టమున్న రీతిలో బీర్లు, వైన్లు తాగిపిస్తున్నాడు. గ్రామగ్రామాన బెల్టు షాపులు తెరిచారు.. మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు.

### ఆడబిడ్డపై ఉండి.. నువ్వు లిక్కర్ దందాలో ఇరుక్కోవడం సిగ్గనిస్తలేదా కవితమ్మ..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధమా లేక బెల్టు షాపులు ఎత్తేయడమా?అన్న విషయంపై ఆలోచన చేస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి లిక్కర్ ద్వారనే అధికంగా ఆదాయం వస్తోంది. తెలంగాణలోనూ మద్యం కొనుగోళ్లుచ ధరలు పెంచడంలోనూ స్కామ్ జరిగింది. కాళేశ్వరం, ఇసుక, చీకోటి దందాలే కాదు.. మద్యం అమ్మకాల్లోనూ కల్వకుంట్ల కుటుంబానికి భాగస్వామ్యం ఉంది. ముడుపులు ముడుతున్నాయి. దీనిపైనా సీబీఐ విచారణ జరపాలి. కాంగ్రెస్ పార్టీపై బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. అవినీతి ఆరోపణలు వస్తే ముఖ్యమంత్రులను, కేంద్రమంత్రుల చేత రాజీనామాలు చేయించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. ఏ తెలంగాణ కాంగ్రెస్ నాయకుడికి లిక్కర్ దందాతో సంబంధాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.లిక్కర్ దందాలో కల్వకుంట్ల కుటుంబ సభ్యుల పాత్రపై సీబీఐతో పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నా. ఆలస్యం అయితే ఆధారాలను తారుమారు చేసే ప్రమాదం ఉందన్నారు.

# ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరికలు

## ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సెక్రటరీ బారెడ్డి సైదిరెడ్డి,సీనియర్ నాయకులు,బలుపునూరి నర్సిరెడ్డి, ఇరిగెల శ్రీనివాస్ రెడ్డి,నందిరెడ్డి కృష్ణారెడ్డి,షేక్ హసీనా గ్రామ ముస్లిం మైనార్టీ నాయకులు, ఇరిగెల నరేందర్ రెడ్డి యూత్ నాయకులు, యువకులు 50 మంది ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.





## జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ యు ఐ

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల నలంద డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో మన పరిసరాలు- మన పరిశుభ్రత కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కళాశాల పరిసరాల రోడ్లను ఊడ్చి, చెత్తను తగులబెట్టారు, రోడ్డు పక్కన ఉన్న మట్టి కుప్పలను రోడ్ లెవల్ చేశారు. కళాశాలను మామిడాకు తోరణాలతో అలంకరించి, కళాశాల ఆవరణలో ముగ్గులను వేశారు. కళాశాల కరస్పాండెంట్ వల్లమల రాజశేఖర్, ప్రిన్సిపాల్ విష్ణు కుమార్, NSS ప్రోగ్రాం ఆఫీసర్ కట్టెల లింగస్వామి, కళాశాల డైరెక్టర్స్ శ్రీనివాస్, చిలువేరు దుర్గయ్య, అధ్యాపకులు అంజయ్య, రాములు, శీనప్ప, నాగలక్ష్మి, అశోక్, మహేష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఈ రోజు రాజాపూర్ మండల కేంద్రంలో జరిగిన పోచమ్మ బోనాల ఉత్సవాలలో మరియు కుచ్చర్కల్ గ్రామంలో జరిగిన బోనాల ఉత్సవాల వేడుకలో పాల్గొన్న TRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు, వారితో పాటు అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, కుచ్చర్కల్ మాజీ సర్పంచ్, గిరి, ఫుల్లరెడ్డి, శేఖర్ రెడ్డి, నరసింహులు, కర్ణాకర్ గౌడ్, రాజాపూర్ యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్, నవాపేట్ యూత్ వింగ్ అధ్యక్షులు మెండే శ్రీను, రఘు, శ్రీను నాయక్, చిరంజీవి, రమేష్, TRS నాయకులు, యువసేన నాయకులు పాల్గొన్నారు.



## చలమల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు గడ్డ కాంగ్రెస్ అడ్డా! అని కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల్లా కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో సుమారు 25 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. పార్టీలో చేరిన వారికి కృష్ణారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు గడ్డ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, త్వరలో జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కొంత మంది నాయకులు మాత్రమే తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడుతున్నారని, కానీ ప్రజల గుండెల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీయే ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన ఎటువంటి హామీలు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే సబండ వర్గాల ఆశలు నెరవేరుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బొల్లోజు శ్యామ్ ,వెలుగు రాంబాబు, కళ్లెం గోపి, కళ్లెం తిరుమలేష్, కళ్లెం సాయి, తూర్పాటి శివ కుమార్, మలిగి సంతోష్, మలి హేమంత, మామిళ్ల ఉపేందర్, ఊదరి రాకేష్, తళారి గణేష్, కళ్లెం కృష్ణ, సోదరి వంశీ, పస్తం నాగరాజు, వస్తం సురేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శులు సుర్వి నర్సింహా గౌడ్, ఆకుల ఇంద్రసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జై కేసారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం, జై కేసారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి, రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి లు హాజరై మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బోయ రామచంద్రం, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుర్వి నరసింహ గౌడ్, లింగోటం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, భూపాల్ రెడ్డి, గంజి జనార్ధన్, గ్రామ ఉపసర్పంచ్ యాదగిరి, వార్డు మెంబర్లు మాధవని శేఖర్, గంగదేవి మల్లేష్, కాసుల బాధ నరసింహ, బిక్షమాచార్యులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంతటి గంగాధర్, ఉపాధ్యక్షులు మైలారం ఉదయ్, అంతటి వెంకటేశం, సీనియర్ నాయకులు కిష్టయ్య, పొట్ట యాదయ్య, తాటి రాజీవ్, నూనెగోవర్ధన్, మైలారం సైదులు, అంతటి సైదులు, పొట్ట సందీప్, లక్ష్మయ్య, మాలి వెంకటరెడ్డి, లింగాల స్వామి, గుత్తా కాంతా రెడ్డి, లింగాల వెంకటేశ్, నిమ్మల నాగరాజు, అంబాల సాయిల్, లింగాల నాగేష్, నీల సుమన్, బొడ్డు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ అరెస్ట్ అక్రమం

## మహేశ్వరం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు



బాలాపూర్, వార్త మిర్రర్ : కరీంనగర్ ఎంపీ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు కలుసుకున్నారు. జనగామ జిల్లా పాదయాత్రలో ఉన్న బండి సంజయ్ ను అరెస్టు చేసి ఆయన స్వగృహంలో పోలీసులు నిర్భందించారు. విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గంలో నిరసన కార్యక్రమంలో ఉన్న అందెల శ్రీరాములు.... వెంటనే కరీంనగర్ చేరుకున్నారు. సంజయ్ విషయంలో పోలీసులు కనీస మర్యాద, ప్రోటోకాల్ పాటించకుండా అమర్యాదగా వ్యవహరించారని శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంగ్రామ యాత్రతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు జరుగుతున్నాయని భయంతో సీఎం కేసీఆర్, తెలంగాణ సర్కారు కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని మండి పడ్డారు. పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు, కార్యకర్తలపై పోలీసులు దాష్టీకాలను గమనిస్తున్నామని భవిష్యత్ లో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అధికారులు మూల్యం చెల్లించాల్సి వస్తుందని అందెల శ్రీరాములు యాదవ్ హెచ్చరించారు. బేషరతుగా గృహనిర్భందం నుంచి ఆయన ధర్నాదీక్షకు, పాదయాత్రకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు శ్రీరాములు.



# నిర్వాసితులకు చెక్కుల పంపిణీ

## రాజన్న చిత్రపటానికి పాలాభిషేకం

మర్రిగూడ, వార్త మిర్రర్ : శివన్నగూడ రిజర్వాయర్ లో ముంపుకు గురి అయిన చర్లగూడెం, వెంకేపల్లి, వెంకేపల్లి తండ గ్రామాల రైతులు తమ భూములకు నష్టపరిహారం చెల్లించి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కోసం ఎన్నో రోజులుగా ధర్నా చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం, మునుగోడు తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడంతోనే నిర్వాసితులకు నష్టపరిహారం చెక్కులను అందజేసిందని, మా భూనిర్వాసితులకు నష్టపరిహారం రావడానికి కారణం లికోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ , బీజేపీ నాయకులు రామదాసు శ్రీనివాస్ ,బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చెరుకు శ్రీరామ్ గౌడ్ , బీజేపీ రాష్ట్ర నాయకులు అమరెందర్ రెడ్డి , పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ , సర్పంచులు,ఎంపీటీసీలు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# నాయిబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో సామ బలవంతరెడ్డి ఘన సన్మానం

వనస్థలిపురం వార్త మిర్రర్ : వనస్థలిపురంలో నాయి బ్రాహ్మణులు నిర్మించుకున్న ఆల యానికి స్థలదాతగా సామ రంగారెడ్డి సామ బలవంత రెడ్డి నిత్యం నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సామ బలవంత రెడ్డి ని నాయి బ్రాహ్మణుల సంఘం ఘనంగా సన్మానించుకున్నారు ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ నాయి అక్కెనపల్లి వీరయ్య గడ్డం సత్యనారాయణ జంపాల సైదులు భవాని రవి నరసింహ జీవన్. శివ తదితర నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో సోమ శేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు



## ఇంద్ర మెగ్వాల్ దారుణ హత్యకు నిరసనగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వుతుల ర్యాలీ

కోరుట్ల ఆగస్ట్ 23 వార్త మిర్రర్ : రాజస్థాన్ లో ఇంద్ర మెగ్వాల్ దారుణ హత్యకు నిరసనగా కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామం లో అంబేద్కర్ యువజన సంఘల అధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దాడికి పాల్పడ్డ నిందితున్ని కఠినంగా శిక్షించాలని కోరుతు ఇటువంటి సంఘటనలు భారతదేశంలో పునరావృతం కాకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. నిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి,బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎస్ గ్రేషియా ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, సహదేవ్, అశోక్, చిన్న రాజం, సురేష్, రాజ నర్సయ్య, శివారెడ్డి మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.




## ఎమ్మార్పీఎస్ విద్యాసంస్థల బంద్ విజయవంతం

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండలంలో మరియు అన్ని గ్రామాలలో ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నరిగె యాదయ్య మాదిగ,ఆధ్వర్యంలో విజయవంతంగా బంద్ చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దగ్గుల బాలరాజ్ , రాజాపూర్ మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నరిగె యాదయ్య మాదిగ, మల్లెపల్లి కృష్ణయ్య శ్రీను లక్ష్మీనారాయణ పోలేపల్లి నర్సింలు. గుర్రం కాడి యాదగిరి.సుదర్శన్ రాఘవేందర్ రంజిత్ , కల్లేపల్లి రవి చందు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజా సింగ్ పై చర్య తీసుకోవాలి



మిర్యాలగూడ వార్త మిర్రర్: ఇస్లాం మత ప్రవక్తపను అసభ్య పదజాలంతో దూసించిన ఎమ్మెల్యే రాజాసింగ్ చర్యను ఖండిస్తూ, ఆయనపై కఠినచర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ పట్టణములో మంగళవారం ముస్లిం, దళిత సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ డిఎస్పీ వెంకటేశ్వర్రావు గారికి వినతి పత్రం అందజేశారు. ఈ ర్యాలీ ఇస్లాంపుర నుండి రాజీవ్ చౌక్ వరకు నిర్వహించి రాజాసింగ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులూ మాట్లాడుతూ ఒక శాసన సభ్యుడి గా ఉంటూ ముస్లిం మనోభావాలను కెంచపరచేవిధంగా మాట్లాడటం హహంకారానికి నిదర్శనం అని అన్నారు. రాజాసింగ్ వ్యాఖ్యలపై మిర్యాలగూడ పోలీసులు కేసు నమోదచేయాలని అన్నారు. ఈ ర్యాలీలో ముస్జీద్ కమిటి అధ్యక్షలు మహమ్మద్ అలీ, బాబుజాని, ఖాజా హమేఉద్దుదిన్, దళిత నాయకులూ ,రవి, ,సాయి, అంజయ్య, సమిఖాద్రి రహమంఖాన్, జానీ తదితరులు పాలుగోనార్






# దళిత బందు పథకం మంత్రులు, ఎమ్మెల్యేల అనుచరులకు కాకుండా సామాన్యులకి ఇవ్వాలి

**సంక్షేమ పథకాలు సకాలంలో అమలు చేయాలని ధర్నా**



వార్త మిర్రర్, మల్కాజ్గిరి: అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మల్కాజిగిరి మండల తాహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కృపాసాగర్ మాట్లాడుతూ పేదల వ్యతిరేక పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వవిధాలను తీవ్రంగా ఖండించారు. పేదలకు, ఇండ్లు లేని కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎవ్వరికీ ఇవ్వలేదని, దళిత బంధు పేరుతో దళితులను మోసం చేస్తున్నారని విమర్శించారు. దళిత బంధు పథకం కేవలం మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే అమలు చేస్తు సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. తెరాస పాలనలో అధికారుల మీద రాజకీయ జోక్యం, వత్తిడి పెరిగిందని ఖండించారు. ఆసరా పెన్షన్ కోసం అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రేషన్ కార్డు లేని వారికి, అప్లికేషన్ పెట్టుకున్న వారికి వెంటనే రేషన్ కార్డు లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం అధికారం కోసం వాగ్దానాలు కాకుండా పేదల జీవితంలో మెరుగైన మార్పు వచ్చేవిధంగా స్కీములు అమలుచేయాలని కోరారు. పట్నం జిల్లా నాయకులు బంగారు నర్సింగ్ రావ్ ప్రసంగిస్తూ అసంఘటిత కార్మికులకు పని కల్పించాలి అని, డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం అనేక సార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించాము కానీ ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇండ్లు ఇవ్వని పక్షంలో మేమే కబ్జా చేసి పేదలకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు. మహిళా సంఘం ఐద్వా మండల కార్యదర్శి మంగ ప్రసంగిస్తూ గతంలో డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం కలెక్టర్ ఆఫీసు వద్ద ఒక రోజంతా ధర్నా చేసి దాదాపు 10వేల అప్లికేషన్స్ సమర్పించడం జరిగిందని అధికారుల్లో కదలిక రాలేదని విమర్శించారు. ఈ ధర్నా కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి లక్ష్మన్ మండల నాయకురాలు వైశ్నవి, సి ఐ టి యు నాయకులు సుమిత్ర, నాగమణి, భారతి, సాంబ, మధురప్ప, శాంతి, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన కంచర్ల

మునుగోడు.వార్త మిర్రర్ : అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడి తోపాటు మృతిచెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణా రెడ్డి ఆర్థిక మంగళవారం సహాయాన్ని అందజేశారు మండల పరిధిలోని జమస్తాన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ అందుగుల రామచంద్రం ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు మండల కేంద్రంలోని లక్ష్మీదేవి గూడానికి చెందిన కొత్తపల్లి సత్తయ్య అనారోగ్యంతో బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకొని వైద్య ఖర్చుల కోసం 10,000 ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ కంచర్ల ట్రస్టు ద్వారా పేద కుటుంబాలకు వీలైనంత మేర సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జ మస్తాన్ పల్లి సర్పంచ్ పంతంగి పద్మ స్వామి గౌడ్ నాయకులు ఎడవెల్లి సురేష్ కుమార్ పాలకూరి అశోక్ గౌడ్ జిట్ట గోని కృష్ణ నారపాక అంజి ఆకాష్ రెడ్డి రెడ్డి మల్ల బాలస్వామి శిరగమల్ల హరిబాబు నీల సాయి వరుణ్ పాల్గొన్నారు



# ఎమ్మెల్యే రాజాసింగ్‌నీ బిజెపి సస్పెండ్ చేయడం హర్షణీయం

**జిశాన్ అలీ, యాదాద్రి జిల్లా మైనారిటీ నాయకులు**


యాదాద్రి వార్త మిర్రర్. : తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలవారు కలిసి సోదర భావంతో జీవిస్తున్నారు వారి మధ్య విద్దేశాలు రెచ్చగొడుతూ. హిందూ ముస్లిం మతాల మధ్య గొడవలు సృష్టిస్తూ. రాజకీయ పబ్బం గడుపుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్ కు తెలంగాణ రాష్ట్ర బిజెపి సస్పెండ్ చేయడం శుభ పరిణామం అని అన్నారు జి షాన్ అలీ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఇతర మతాలని గౌరవించే సాంప్రదాయాని ఒకరు కొనసాగించాలని అన్నారు యాదాద్రి జిల్లా మైనారిటీ నాయకులు. జి షాన్ అలీ.



# సామా నగర్ లో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు.

సామానగర్ వార్త మిర్రర్. : వనస్థలిపురం సామానగర్ లో నాయి బ్రాహ్మణులు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు పలహారం బండి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామా రంగారెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ రాపర్తి రవీందర్ గడల రాజు అక్కినపల్లి వీరయ్య కమోజీ శీను జంపాల సైదులు. పాల్గొన్నారు

# జొన్న పంటను పరిశీలిస్తున్న ఏ.ఈ.ఓ సి. ప్రసన్న



రైతులు వారి వారి పంట పొలాల్లో ఏ ఏ పంటలను సాగు చేస్తున్నరో వాటి వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తంణాధికారి సి. ప్రసన్న అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలోని పలు పంట పొలాలను స్థానిక సర్పంచ్ ఎముక జంగయ్య, ఎంపిటిసి శోభాశేకర్ రెడ్డి లతో కలిసి ఆమె స్వయంగా పరిశీలించి , రైతులు వేసుకున్న పంటలు ఆమె రిజిస్టర్ లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏ.ఈ.ఓ సి. ప్రసన్న మాట్లాడుతూ రైతులు తప్పకుండా వేసిన పంటలను సర్వే నెంబర్ ఆధారంగా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని ఆమె అన్నారు. దీంతో పంటలు కొనుగోలు సమయంలో ఇటు ప్రభుత్వానికి , అటు రైతులకు సఖ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే సర్పంచ్ ఎముక జంగయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను తప్పకుండా కొనుగోలు చేసేలా చూడాలన్నారు. రైతులకు వచ్చే సబ్సిడీలను మా గ్రామానికి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు ఉన్నారు.



# బి.జే.పి. ని ఓడించటమే సిపిఎం ప్రధాన కర్తవ్యం

చిట్యాల వార్త మిర్రర్: ప్రజలకు అత్యంత ప్రమాదకరంగా మారిన బి.జే.పి. ని అన్ని విధాలా ఒంటరి చేసి ఓడించటమే సిపిఎం ప్రధాన కర్తవ్యం అని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల లో మంగళవారం నాడు స్థానిక మేకల లింగయ్య స్మారక భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్ర, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఘట్టాల ను వక్రీకరించి మత పరంగా చిత్రీకరించి తారుమారు చేసే దర్మార్గపు చర్యలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చెప్పులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కాళ్ళకు వేయటం ఆత్మ గౌరవం తాకట్టు పెట్టడమే అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం జీయస్టీ పేరుతో జుట్టు పన్ను మినహా శ్మశానవాటిక పనులకు సహా పన్నులు విధించి బ్రిటిష్ ప్రభుత్వానికి మోడీ సర్కార్ కు తేడా లేకుండా పోయిందని అన్నారు. రాజ్యాంగ మౌళిక సూత్రాలను విస్మరించి గాంధీజీ ని చంపిన గాడ్సే ను కీర్తించే స్థాయికి బిజెపి దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల పార్టీ కార్యదర్శి అరూరి శీను, నాయకులు పామనుగుల్ల అచ్చాలు, నారబోయ్న శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, ఐతరాజు నర్సింహ తదితరులు పాల్గొన్నారు



# నకిరేకల్ లో నిరవధిక సమ్మెకు సంఘీభావం దైద రవీందర్

నకిరేకల్ వార్త మిర్రర్: నకిరేకల్ మండలంకేంద్రంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం - ఐక్య కార్యాచరణ కమిటీ ( వి ఆర్ ఎ .జె ఎ సి) తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 30 రోజులుగా ఆఫీసుల ముందు నిరవధిక సమ్మె చేస్తున్న నకిరేకల్ లో ఎం ఆర్ ఓ ఆఫీసు ముందు వి ఆర్ ఎ లు చేస్తున్న సమ్మె స్థలి వద్దకు నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వచ్చి సంఘీభావం తెలిపి ఐదు వేల రూపాయలు .ఆర్థిక సహాయం చేసారు ఈ కార్యక్రమంలో టీ రాష్ట్ర కార్యనిర్వాహక టి పి సీసీ కార్యదర్శి దైద రవీందర్ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వి ఆర్ ఏ ల సమ్మె ఈ రోజు కి 30 వ రోజుకు చేరుకుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 30 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరవధిక సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తుంది అని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పే-స్కెల్ జి. ఓ విడుదల చేసి , వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బాక యాదగిరి రెడ్డి , సామాజిక కార్యకర్త వంటెపాక అంబెడ్కర్ , భూతుకూరి వెంకట్ రెడ్డి , యం.డి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , చెనగోని రాజశేఖర్ గౌడ్ , బొడ్డుపల్లి ఉపేందర్ , రమాకాంత్ , పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# దేశం లోనే అన్ని రంగాల్లో ముందుండి నడిపిస్తున్న నాయకుడు కేసీఆర్: ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**నిన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటిపై బీజేపీ కార్యకర్తలు దాడికి రావడాన్ని ఖండిస్తూ**



జగిత్యాల జిల్లా ఆగస్ట్ 23 వార్త మిర్రర్: జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా తెలంగాణ అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ వ్యాప్తంగా గా వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రికి లను, పార్టీ నాయకులను కలిసి రాజకీయ ఏకీకరణ. ముఖ్యమంత్రి ని బ్లాక్ మెయిల్ లో భాగంగా ఎమ్మెల్సీ కవిత ని లిక్కర్ మాఫియా లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కవిత ఎలాంటి విచారణ కైన సిద్ధమే అని ప్రకటించారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు ఉంటాయి అవి రాజ్యాంగ బద్దంగా ఉండాలి కవిత ఇంటిపై దాడి హేయ మైన చర్య వాటిని టీఆరెఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు శాంతి భద్రతల విచ్ఛిన్నం చేసే కుట్ర, ప్రయత్నం రాష్ట్రంలో జరుగుతుంది. శాంతి భద్రతలు ఎక్కడా ఉంటాయో అక్కడ అభివృద్ధి, పెట్టుబడులు వస్తాయి. రాజకీయం కోసం శాంతి భద్రతలు విఘాతం కలిగిస్తే అభివృద్ధి, ఉద్యోగ కల్పన ఆటంకం కలుగుతుంది అని ప్రతిపక్షాలు గుర్తించాలి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని రాజ్యాంగ విరుద్ధంగా బీజేపీ నాయకులు దాడులు జరపడం ప్రజా స్వామ్య వ్యతిరేకం కొన్ని కుట్రలు పన్ని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎంపీ ఎన్నికల్లో కవిత ఓటమికి కారణం అయ్యారని ప్రజలకు తెలుసు. కొందరు ప్రతిపక్ష నాయకులు ఇతర దేశాల్లో సైతం వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి భౌతిక దాడులు చేయటం, అసత్య నిరాధార ఆరోపణలు చేయటాన్ని ఖండిస్తున్నా. ఎక్కడైతే దాడి జరుగుతుందో. అయితే తిప్పి కొడతాం. లేదంటే పోలీసులకు సమాచారం ఇస్తం అక్కడే అదే జరిగింది. కవితక్క ఉద్యమ పోరాటం చేసింది. ప్రజా నాయకురాలు. బీజేపీ దాడులను తీవ్రంగా కండిస్తున్నాం. ప్రజాస్వామ్యం లో మంచి పరిణామం కాదు.. ఇప్పుడిప్పుడే వజ్రోత్సవాలు పూర్తి చేసుకున్నాం. బీజేపీ చేసే పనులకు అభివృద్ధి కుంటు పడుతుంది. రోడ్ల మీద పడి అనవసర రాద్ధాంతం చేయెుద్దు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, బాల ముకుందం, మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిధ్, ఏ ఎంసి ఛైర్మెన్ రాధ రవీందర్ రెడ్డి, పి ఎ సి ఎస్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆర్ టి ఎ జిల్లా మెంబర్ సుధాకర్ రావు, కౌన్సిలర్ అనిల్, ఎఫ్ సి ఎస్ ఛైర్మెన్ గుమ్ములా అంజయ్య, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు మల్లేశం, మాజీ కౌన్సిలర్ బాలే శంకర్, నాయకులు జుంబర్తి శంకర్, నాగయ్య, మాజీ సర్పంచ్ చిర్రా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ దేవాలయం అధ్యక్షుడిగా గుండు ముత్తయ్య గౌడ్



వార్తా మిర్రర్, మల్కాజ్గిరి: యాదాద్రి భువనగిరి జిల్లా వడాయిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న దుర్గమ్మ దేవాలయానికి నూతన కమిటీని గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు, కుల పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సర్పంచ్ మనీష్ గౌడ్, అధ్యక్షుడిగా గుండు ముత్తయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చుక్కల శంకర్, సలహాదారులుగా నీల పోశెట్టి, కోట పెద్ద స్వామీ, రాసాల నర్సింహ యాదవ్, కళ్లెం కృష్ణ , నీలా ఓం ప్రకాష్ గౌడ్ ,చుక్కల మల్లయ్య, ముద్దసాని వెంకటేష్, గుండు అంజయ్య, పబ్బాల ఉప్పలయ్య ఉపాధ్యక్షులుగా నీల పోశెట్టి గౌడ్ (జెమిని), శెట్టి శ్రీకాంత్, ముద్దసాని ఉపేందర్ గౌడ్, జక్కుల చంద్రయ్య యాదవ్, చుక్కల సత్యనారాయణయాదవ్, రాసాల రాజు, బబ్బూరి పెద్ద సురేష్, శెట్టి యాదగిరి, పబ్బాల రమేష్ , కోట చంద్రశేఖర్, కోట గంగయ్య సహాయ కార్యదర్శులు గా బబ్బురి శ్రీరాములు, బబ్బురి శంకర్ ,శెట్టి అశోక్, చుక్కల దుర్గయ్య, బబ్బూరి సాగర్, శెట్టి ముత్తయ్య, ఏశబోయిన శ్రీశైలం, బబ్బురి సురేష్ ,శెట్టి సుమన్ యాదవ్,పబ్బాల సంజీవ, కోట పోచయ్య, కోటమహేందర్ కోశాధికారిగా బబ్బూరి పోశెట్టి గౌడ్ ప్రచార కార్యదర్శులుగా శెట్టి గోపాల్, నోముల నరసింహ, నోముల శ్రీశైలం, బందారపు రంజిత్ గౌడ్, గొడిసెల అమరేందర్, తోటకూర వెంకటేష్, కోట చంద్రశేఖర్ కమిటి సభ్యులుగా నల్ల మాస శేఖర్, బబ్బూరి నందు,చుక్కల వెంకటేష్, గుండు రవి, గొట్టే టి యాదగిరి, జిట్టా నరేష్, ఏశ బోయిన యాకుబ్, మాటూరి శంకర్, నీల ఆంజనేయులు, ఏర్పుల కిష్టయ్య, పబ్బా ల స్వామి,పబ్బాల ఇస్తారి, కోట సుధాకర్, కోట మల్లికార్జున్ శాశ్వత సభ్యులు గా బబ్బూరి యాదగిరి గౌడ్, శెట్టి కిరణ్, చుక్కల శంకరయ్య, పబ్బాల లక్ష్మయ్య ,పబ్బాల నర్సింగ్ రావు, కోట పెద్ద స్వామి, కోట లక్ష్మయ్యలను ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు గుండు ముత్తయ్య గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో దుర్గమ్మ ఆలయాన్ని అధునాతన హంగులతో నిర్మిస్తామని పేర్కొన్నారు.



## రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం.

**బూడిద బిక్షమయ్య గౌడ్.**

యాదాద్రి వార్త మిర్రర్. : బండి సంజయ్ గారి అక్రమ అరెస్టుకు నిరసనగా అన్ని ఆలేరు నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో బిజెపి కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. శాంతియుతంగా ధర్నాలు రస్తారోకాలు చేస్తే మాపై హత్యాయత్నం కింద కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. ధర్మ పోరాటం చేస్తున్న మా నాయకులపై ప్రభుత్వం కక్షపూరిత చర్యలు చేపట్టిందని అన్నారు



## ఎర్రజెండా అండతో మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ. విజయం సాధిస్తుంది.

**బచ్చన గోని గాలయ్య నారాయణపూర్ మండల కార్యదర్శి.**

యాదాద్రి వార్త మిర్రర్. మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి టిఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని అన్నారు గతంలో కూడా ఎర్రజెండా మద్దతుతో ఎన్నో ప్రభుత్వాలు ఏర్పడ్డాయని ఈ ఉప ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని పార్టీ పిలుపు మేరకు సైనికుల పనిచేసి టిఆర్ఎస్ అభ్యర్థిని మునుగోడులో గెలిపిస్తామని అన్నారు. బచ్చన గొని గాలయ్య సిపిఐ నారాయణపూర్ మండల కార్యదర్శి



## మునుగోడు ప్రజలకు గుజరాత్ పాలన కాదు గులాబీ పాలన కావాలి

**కొండ గిరి గౌడ్ యాదాద్రి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు**

యాదాద్రి వార్త మిర్రర్. : మునుగోడు ప్రజలు కోరుకునేది సంక్షేమం అభివృద్ధి కావాలని కేసీఆర్ తోనే సాధ్యమని మునుగోడు ప్రజలకు తెలుసు ఉప ఎన్నికల్లో గులాబీ జెండా మునుగోడు ప్రజల ఎగరవేస్తారు అన్నారు. మునుగోడులో బిజెపిని ప్రజలు నమ్మరని అన్నారు ప్రజలకు తెలుసు గ్యాస్ ధరలు నిత్యవసర వస్తువులు ధరలు పెంచిన పార్టీ బిజెపి అని. బిజెపికి అమ్ముకో వడమే తెలుసు అభివృద్ధి తెలియదని అన్నారు. ఉప ఎన్నికల్లో బిజెపికి కాంగ్రెస్కి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కొండ గిరి గౌడ్. యాదాద్రి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు.



## పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన సదస్సు: రాజ్యలక్ష్మి

వార్త మిర్రర్, మల్కాజ్గిరి: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా సిబ్బంది చూసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ కె రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మల్కాజ్గిరి చౌరస్తా గాంధీ పార్క్ లో పారిశుద్ధ కార్మికుల తో అవగాహన, పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రతి ఒక్కరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త సేకరించే ఆటోలకు వేసే విధంగా చూడాలని తెలిపారు. కాలనీలలో ఎవరైనా చెత్తను ఆటోలకు ఇవ్వకుండా బయట పడేస్తే వారిపై చర్యలు తీసుకొని జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీణ, నాగరాజు, మనోహర్ రెడ్డి పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్లలో బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులు



కోరుట్ల ఆగస్ట్ 23 వార్త మిర్రర్: కోరుట్లలో బిజెపి నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులు తీవ్రంగా ఖండిస్తున్నాం కల్వకుంట్ల కుటుంబం కల్వకుంట్ల కవిత ఢిల్లీలో అక్రమ వ్యాపారంలో అడ్డంగా దొరికింది వెంటనే కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీకి రాజీనామా చెయ్యాలి.అని శాంతియుతంగా ధర్నా కార్యక్రమం చేస్తూవుంటే ఎక్కడికి అక్కడే అక్రమ అరెస్టులు చేస్తున్నారు.పోలీస్ ల అక్రమ అరెస్టులు కోరుట్ల బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇంక ఎన్నాళ్ళు తెలంగాణలో దొరల కుటుంబ పాలన ,అరెస్ట్ అయిన జిల్లా కార్యవర్గ సభ్యులు సూదవేని మహేష్ ,కౌన్సిలర్ మాడవేణి నరేష్ ,ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనువాస్ ఉపాధ్యక్షులు బింగి వెంకటేష్ , బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్ కథలాపూర్ మండల బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు

## రుద్రంగి ఎస్ఐ ని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



రుద్రంగి ఆగస్ట్ 23 వార్త మిర్రర్: రుద్రంగి మండల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా రుద్రంగి ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల గంగాధర్ మాట్లాడుతూ పోలీసు మరియు ప్రెస్ సమన్వయంతో ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగాలని నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్ కు రుద్రంగి మండల ప్రెస్ క్లబ్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గసికంటి రాజు,ఉపాధ్యక్షులు కత్తి రాజు, ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్ ,కోశాధికారి గుగ్గిల తిరుపతి, సహాయ కార్యదర్శి దేగవత్ తిరుపతి,లింగంపల్లి గంగాధర్,నేరెళ్ల శేఖర్,నోముల నాగరాజు,ఎల్లాల నర్సరెడ్డి, తరే మునిందర్,పిసరి కిషన్,సుడిగపు పరశురాం,తుమ్మనపెల్లి నరేందర్,మండలోజి ఉదయ్ పాల్గొన్నారు.



**కోరుట్ల ఆగస్ట్ 23 వార్త మిర్రర్: కోరుట్ల లో గ్లోబల్ హై స్కూల్ ఉర్దూ మీడియం పాఠశాలలో నిర్వహించిన మత గురువు ముఫ్తీ మజార్ మౌలానా కి సన్మాన కార్యక్రమంలో పాల్గొని వారిని సన్మానించి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,ఈ కార్యక్రమంలో వారితోపాటుగా టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, మరియు ఇతర కౌన్సిలర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు**



## నీరా ప్రాజెక్ట్ కి ధర్మ బిక్షం పేరు పెట్టాలి

**ఎక్సైజ్ మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్ కి వినతి ... తెలంగాణా రాష్ట్ర సర్పంచ్ ల సంఘం ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ ,**

యాదాద్రి వార్త మిర్రర్: యాదద్రి భువగిరి నందనం లో ఏర్పాటు చేస్తున్న నీరా ప్రాజెక్ట్ కు ధర్మ బిక్షం పేరు పెట్టాలి ధర్మ బిక్షం గారి ఆశయం నెరవేర్చుట కొరకు గౌడ్ ల ఐక్యత చిహ్నం గ మహనీయుడు పేరు పెట్టాలి అతని జీవితం ప్రజా సేవకే అంకితం చేసిన మహనీయుడు కావున... తెలంగాణ రాష్ట్ర గౌడ్ ల ఐక్యత మరింత బలోపేతానికి దోహద పడుతుంది ఆశిస్తున్నాము ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గౌడ యువజన సంఘం ఉపాధ్యక్షులు లింగస్వామి గౌడ్ లింగన్న గౌడ్ పాల్గొన్నారు



## డిపో మేనేజర్‌కి వినతి పత్రం సమర్పించరు కోరుట్ల కాంగ్రెస్

కోరుట్ల ఆగస్ట్ 23 వార్త మిర్రర్: కాంగ్రెస్ బృందం కోరుట్ల డిపో మేనేజర్ కే.ప్రసన్న లక్ష్మి ని మర్యాద పూర్వకంగా కలిసి కోరుట్ల నుండి అయిలాపూర్, ధర్మారం, సాతారం, రేగుంటల మీదుగా కడెంకు బస్ సౌకర్యం కల్పించాలని, మరియు మోహన్ రావు పేట గ్రామం వద్ద ఎక్స్ ప్రెస్ స్టాప్ కల్పించాలని కోరుతూ డిపో మేనేజర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమాండ్ల సత్య నారాయణ గౌడ్, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అందే మారుతి బాపూజీ, కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు సరికెల్ల నరేష్, మ్యదరి లక్ష్మణ్, పట్టణ ఎస్సీ సెల్ అద్యక్షులు పసుల కృష్ణా ప్రసాద్, కోరుట్ల యూత్ కాంగ్రెస్ మండలం అద్యక్షులు పన్నాల అంజి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బన్న రాజేష్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి దండవేణి వెంకట్, పట్టణ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ ఎంబెరి సత్యనారాయణ, కుందారపు గంగా శేఖర్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి ముహమ్మద్ నసీర్ మరియు పాల్గొన్నారు



## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ని కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.

కోరుట్ల ఆగస్ట్ 23 వార్త మిర్రర్: ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ పార్లమెంట్ లో త్వరలో ప్రశ్నించే గొంతు రాబోతుందన్న భయంతో, బీజేపీ అవినీతి అక్రమాలు ఎండగట్టే దమ్మున్న నాయకురాలిని పోయిన ఎన్నికల్లో అబద్దాలతో ఓడగొట్టి.ఈసారి బీజేపీకి డిపాజిట్ గల్లంతు కాబోతుందన్నఅయోమయంలో ఏంచేయాలో తెల్వక ప్రజాక్షేత్రంలో తేల్చుకునే సత్త లేక ఢిల్లీ డైరెక్షన్ లో నిన్న ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బీజేపీ కార్యకర్తలు దాడికి రావడం నీచమైన చర్య అని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు.అబద్దాల అమిత్ షా, మోడీ ఇద్దరు వచ్చి మోకాళ్ళ మీద నడిచిన నిజామాబాద్ లో కవిత గారు 5 లక్షల మెజారితో గెలవడం ఖాయమన్నారు. పోయిన ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ అక్రమ సంబంధంతో,100 అబద్దాలతో బీజేపీ గెలిచి ఒక్క హామీకూడా నెరవేర్చలేదని ఈ సారి ప్రజలు కాంగ్రెస్ బీజేపీ కి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.పార్లమెంట్ సభ్యురాలిగా పార్లమెంట్ లో బీజేపీ అవినీతి చిట్టాను బయటకు తీసే దమ్మున్న నాయకురాలు మా కవిత గారు అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత ఇంటికి వెళ్లి సంఘీభావం తెలిపారు.

## కోరుట్ల కోట బురుజులు, కోనేరు, వాటి భూములను కాపాడాలి

**ప్రజాసంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ డిమాండ్**



కోరుట్ల ఆగస్ట్ 23 వార్త మిర్రర్: కోరుట్ల కు చిహ్నం కోట బురుజులని చారిత్రక కట్టడాలను కాపాడుకోవలనే లక్ష్యం తో అనేక ఉద్యమాల ఫలితంగా వజ్రోత్సవాలను పురస్కరించుకొని జాతీయ వాదం ఉట్టిపడేలా బురుజులకు కొత్త శోభ తీసుకవస్తున్న మున్సిపల్ పాలకపక్షం వాటికి సంబంధించిన భూములను కూడా కాపాడాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం కోరుట్ల లోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ కోట బురుజులతో పాటు కోనేరు ను బాగుచేయాలని పట్టణ పరిసర ప్రాంతాల ప్రజల ఆహ్లాదంకై సౌకర్యాలు మేరుగుపరిచి అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలు తొలిగించాలని అ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని అ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దాలని పేట భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రకు ఘన స్వాగతం



చిట్యాల వార్త మిర్రర్: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చేరుకుంది ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రకు ఘన స్వాగతం పలికారు ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సభలో ఎస్ ఎస్ ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా సంస్థలు బలోపేతం చేయాలన్నారు మన ఊరు మన బడి పథకం ప్రచారానికే పరిమితం అయింది అన్నారు ఎటువంటి నిధులు కేటాయించలేదన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రాష్ట్రంలో మరియు వెలిమినేడు ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు వెంటనే భర్తీ చేయాలన్నారు సైకిల్ యాత్ర 125 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సెంటర్లో కేక్ కట్ చేయడం జరిగింది సైకిల్ యాత్ర బృందానికి సెంటర్లో మాజీ ఎంపిటిసి అరూరి శ్రీను ఎమ్ పి టి సి దేశ బోయిన స్వరూప పూలమాలలు వేసి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర బృందం సభ్యులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సైదా నాయక్ రమేష్ గోపీనాథ్ రేణుక జిల్లా కమిటీ సభ్యులు వీరన్న స్పందన ప్రజా సంఘాల నాయకులు నాతి వెంకటరామయ్య దేశ బోయిన నరసింహ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ గ్రామ శాఖ నాయకులు గోలి సాయి కిరణ్ సంజీవ విగ్నేష్ ఆరూరి పవన్ అంతటి అది నూతనకంటి లింగస్వామి బెడద ముఖేష్ గుర్రం అరుణ్ దండు పవన్ కూరాకుల ఉమేష్ విష్ణు మనోజ్ ఆరూరి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు



## జగిత్యాలలో 5గురు అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

**వారిలో ఇద్దరు మహిళలు.**

**భారీగా బంగారు వెండి ఆభరణాలు స్వాధీనం**

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 23 వార్త మిర్రర్: రాష్ట్ర వ్యాప్తంగా దొంగతనాలకు పాల్పడిన 5గురు అంతర్ జిల్లా దొంగల మూటను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ ప్రకాష్ తెలిపారు. నిందితులు పాల శ్రీను, మేకల రామకృష్ణ, పాల లక్ష్మి, మేకల సరోజినీ, ఆరవ సంతోష్ . వారి వద్ద నుండి 29తులాల బంగారం, 78తులాల వెండి, ఒక స్విఫ్ట్ కార్, 1500/- ల నగదు 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ రూ.13,51,500 ఉంటుందని డిఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ సిఐ కృష్ణ కుమార్, రాయికల్ ఎస్ఐ కిరణ్ కుమార్ ఉన్నారు



## కథలపూర్ మండలం చింతకుంట గ్రామానికి నూతనంగా 101 ఆసరా పింఛన్లు మంజూరు

కథలాపూర్ ఆగస్ట్ 23 వార్త మిర్రర్: కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన 101 లబ్ధిదారులకు నూతనంగా ఆసరా పింఛన్లు వృద్ధాప్య ,వితంతు, వికలాంగులు ,ఒంటరి మహిళ ,గీత కార్మికులు ,చేనేత కార్మికులకు మంజూరైన సందర్భంగా.చింతకుంట గ్రామం లో సీఎం కేసీఆర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వేములవాడ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి గార్ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన లబ్ధిదారులు.తదనంతరం లబ్ధిదారులు సీఎం కే సి ఆర్, వినోద్ కుమార్ కు ,ఎమ్మెల్యే రమేష్ బాబు కు,లోక బాపు రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి నాగం భూమయ్య ,ఉప సర్పంచ్ లోక నర్మ రెడ్డి ,సొసైటీ డైరెక్టర్ లు పంచాతి శంకర్ ,లోక రాజ రెడ్డి ,టీ ఆర్ ఎస్ నాయకులు సోమ దేవేందర్ రెడ్డి ,ఎంబేరీ వ్యాస మహర్షి ,అన్నరపు రమేష్ దూడ రమేష్ ,భీమా రాజం, మైస శ్రీధర్ ,పోకతోట గంగాధర్,చిప్ప శ్రీనివాస్, మరియు పలువురు నాయకులు ఉన్నారు



## ఎమ్మెల్సీ కవిత మంత్రుల సంఘీబావం

**బీజేపీ వి తప్పుడు ప్రచారాలు**

మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సత్యవతి రాథోడ్, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్, వార్త మిర్రర్: బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితపై బీజేపీ నేతల తప్పుడు ప్రచారాలను టీఆర్ఎస్ శ్రేణులు ఖండించాయి. హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కవిత నివాసానికి చేరుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, టీఆర్ఎస్ నేతలు, కవితకు సంఘీబావం ప్రకటించారు. టీఆర్ఎస్ నేతలపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించబోమని, బీజేపీ పార్టీకి ప్రజా క్షేత్రంలో బుద్ధి చెబుతామని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సత్యవతి రాథోడ్ తెలిపారు. అంతేకాదు ఎమ్మెల్సీ కవితపై బీజేపీ గూండాల దాడిని టీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఒక మహిళా నేత, నిఖార్సయిన ఉద్యమకారిణి అయిన ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి చేయడం బీజేపీ పార్టీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనంగా టీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా, సీబీఐ, ఈడీ లాంటి సంస్థలను ఉపయోగించి, దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని టీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బీజేపీ నేతల గుండాగిరిని ఏమాత్రం సహించబోమని, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై బరిగీసి కొట్లాడుతామని టీఆర్ఎస్ నేతలు స్పష్టం చేసారు. పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఆర్టీసి ఛైర్మన్ జాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యేలు షకీల్ అహ్మద్, దానం నాగేందర్, చల్లా ధర్మారెడ్డి, బిగాల గణేష్ గుప్తా, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, హైదరాబాద్ నగర కార్పొరేటర్లు, టీఆర్ఎస్ నేతలు ఎమ్మెల్సీ కవిత గారి నివాసానికి వచ్చి సంఘీబావం ప్రకటించారు.



## నాయిబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో. సామ బలవంత రెడ్డి ఘన సన్మానం.

**రాపర్తి రవీందర్ వనస్థలిపురం నాయి బ్రాహ్మణుల సంఘం ఉపాధ్యక్షులు**

వనస్థలిపురం వార్త మిర్రర్. : వనస్థలిపురంలో నాయి బ్రాహ్మణులు నిర్మించుకున్న ఆలయానికి స్థలదాతగా సామ రంగారెడ్డి సామ బలవంత రెడ్డి నిత్యం నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సామ బలవంత రెడ్డి ని నాయి బ్రాహ్మణుల సంఘం ఘనంగా సన్మానించుకున్నారు ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ నాయి అక్కెనపల్లి వీరయ్య గడ్డం సత్యనారాయణ జంపాల సైదులు భవాని రవి నరసింహ జీవన్. శివ తదితర నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో సోమ శేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు

## యూనివర్సిటీలలో పెరుగుతున్న అమ్మాయిల శాతం

**మహిళా వర్సిటీ ఏర్పాటు సీఎం నిర్ణయం**

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**మీర్ పేట లో నూతన**

**జూనియర్ కాలేజ్ ప్రారంభం**



బాలాపూర్, వార్త మిర్రర్: యూనివర్సిటీలలో అమ్మాయి ల శాతం పెరుగుతుంది..60 నుండి 80 శాతం వరకు ఉన్నత విద్యలో అమ్మాయిల శాతం పెరుగుతుండటం తో ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళ యూనివర్సిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జంట మునిసిపల్ కార్పొరేషన్లలో మరిన్ని ఉన్నత పాఠశాల ల కోసం కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా మంజూరు అయిన మీర్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..మీర్ పేట్ లో జూనియర్ కళాశాల, తుక్కుగూడ లో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఇంటర్ కీలకమని,ఇప్పుడే సరైన దిశలో వెళ్లి బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా నూతనంగా కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు,భవనం పనులు కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని,ఆ తర్వాత అంతా అభివృద్ధి పై దృష్టి పెట్టాలని,ఆ దిశగా సహకరిస్తున్న వారికి ధన్యవాదాలు. రాష్ట్రం ఏర్పాటు అయ్యాక 1000 గురుకులాలు ఏర్పాటు చేసినట్లు,1150 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు. 75 డిగ్రీ 2 పీజీ,లా కళాశాలలు ఏర్పాటు చేసినట్లు,వీటిలో అడ్మిషన్ల కోసం డిమాండ్ పెరిగిందని, ప్రభుత్వం ఒక విద్యార్థి పై ఒక లక్ష 25 వేలు ఖర్చు చేస్తుందన్నారు.లి ప్రతి కళాశాల లో ఒక కౌన్సిలర్ ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మీర్ పేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలలో 77 మంది చేరగా అందులో 41 మంది అమ్మాయిలు ఉండటం విశేషమని సబితా ఇంద్రారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్ ,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ,ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఒమర్ జలీల్ ,వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లు,కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్బీ: భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహన కార్యక్రమాన్ని నిర్వహించారు.లిక్కర్ స్కామ్ లో దొరికిన ఎమ్మెల్సీ కవిత ను అరెస్టు చేయాలని రాష్ట్ర మహిళా యువ మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఇంటి ముందు ధర్నా చేస్తూన్న కార్యకర్తల అక్రమ అరెస్టు కేసులను ఉపసంహరించాలని దాడి చేసిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ విషయంపై బండి సంజయ్ కుమార్ శాంతియుతంగా మౌన దీక్ష చేస్తున్న సంజయ్ ని అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ విషయంలో ఎమ్మెల్సీ కవితను పదవి నుండి సస్పెండ్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ స్కామ్ లో ఉన్న రాష్ట్ర నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సూరపల్లి శివాజీ, మండల అధ్యక్షులు జక్కలి విక్రం యాదవ్,బచ్చన గోని దేవేందర్,దాసోజు వెంకటాచారి,కోన్ రెడ్డి నరసింహ,ఉప్పల లింగస్వామి, మొగుదాల వెంకటేశం,తంగళ్ళ సత్తయ్య ,ఆత్కూరి రాములు, ఎండి నయిమ్ షరీఫ్, ఆత్కూరి గిరి, గొల్లూరి యాదగిరి,సుర్వి రాజు,జక్కర్తి బిక్షం,ఉప్పల నాగరాజు, భూసా శ్రీనివాస్, సుర్వి రవీందర్, గుండు రాజు, కొర్ర నరేందర్, శంకర్ నాయక్, మహేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, వెలిజాల శ్రీనివాస్,గొల్లూరి సాయి,జక్కర్తి గణేష్,కట్కూరి శ్రీకాంత్,తులసీదాస్, డాక్టర్ వెంకటేశం, వీరమల్ల జంగయ్య, ఉష్కాగుల సాయి బాబా, సుర్వి కుమార్,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## కేంద్రం అక్రమ కేసులతో కల్వకుంట్ల కవిత ను వేధిస్తే ఖబార్ధార్.



చిట్యాల వార్త మిర్రర్: తెలంగాణ శాసన మండలి సభ్యురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ను బీజేపీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ లిక్కర్ స్కామ్ పేరుతో నిధారద ఆరోపణల తో అక్రమ కేసులు పెట్టి వేధిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని టిఆర్ఎస్ సీనియర్ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ హెచ్చరించారు. నిన్న హైదరాబాద్ లో కవిత ఇంటి పై బీజేపీ గుండాల దాడిని యావత్ తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తునందున సీఎం కేసీఆర్ కుటుంబం పై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడేందుకు కుట్రలు చేస్తుందని సంజయ్ దాస్ గౌడ్ ఆరోపించారు.బీజేపీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం కవిత ను ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు ఇచ్చిందని గుర్తు చేశారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు తెలంగాణ సమాజం అండగా ఉంటుందని నిధారద ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే ఇతర నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే తీవ్ర పరిణామాలు వుంటాయని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ హెచ్చరించారు. ఎలాగైనా తెలంగాణ లో అధికారం లోకి రావాలని ఒక వైపు సీఎం కేసీఆర్ కుటుంబం పై కక్ష సాధింపు చర్యలకు కుట్ర చేస్తూ.. ఇంకో వైపు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఒక వర్గం పై అనుచిత వ్యాఖ్యలు చేసి ఘర్షణ లకు శాంతి భద్రతల విఘాతం కు కుట్ర చేస్తుంది బీజేపీ కేంద్ర ప్రభుత్వం అని రాజా సింగ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



## కీలుబొమ్మలుగా మారిన స్వతంత్ర సంస్థలు

**బిజెపి జేబు సంస్థలుగా ఈ డి, సిబిఐ**

**ఎమ్మెల్సీ కవితపై నిరాధారమైన ఆరోపణలు**

**కెసిఆర్ ను భయపెట్టాల నుకోవడం బిజెపి నేతలు అవివేకం**

**పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదర్**

హైదరాబాద్, వార్త మిర్రర్: కేంద్ర దర్యాప్తు సంస్థ(సిబిఐ) ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ వంటి స్వతంత్ర సంస్థలను కేంద్ర ప్రభుత్వం కీలుబొమ్మలుగా ఆడిస్తోందని తెలంగాణ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ కోలేటి దామోదర్ ధ్వజ మెత్తారు. రాజకీయ ప్రత్యర్థులే లక్ష్యంగా స్వతంత్ర సంస్థల ప్రతిష్టతను మసకబారుస్తోందనిఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. నేరారోపణలు లేకుండానే దర్యాప్తు పేరుతో రాజకీయ ప్రత్యర్థులను వేధించడం బిజెపి దివాళాకోరు రాజకీయాలకు పరాకాష్టనిఆయన ఎద్దేవా చేశారు. అందులో భాగంగానేశాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితపై బిజేపీ నాయకులు నిరాధారఆరోపణలుచేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేంద్రంపై పోరాడుతున్న కెసిఆర్ ను భయపెట్టేందుకు కక్షపూరిత రాజకీయాలుచేస్తోందని ఆయన విమర్శించారు. కవిత ఇంటిపై బిజెపీ గుండాలు దాడీ చేయడాన్నిదామోదర్ ఖండించారు. తెలంగాణకు సంబంధించి ముఖ్యమంత్రికెసిఆర్ అడిగిన ప్రశ్నలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీగాని,కేంద్ర హెూంమంత్రి అమిత్ షాఎందుకు సమాధానం ఇవ్వలేకపోయారని ఆయన నిలదీశారు. బిజెపి నాయకులు బొంకడం కోసం పాదయాత్రలు చేస్తారని, అబద్ధాలను వండి వార్చడానికే బహిరంగసభలు పెడతారనడానికిమునుగోడులో జరిగిన అమిత్ షా సభేనిదర్శనమని దామోదర్ పేర్కొన్నారు. "డబ్బాలో రాళ్ళు వేసి ఊపినట్టు" అడ్డమైన ఆరోపణలు చేయడమే బిజెపి నాయకులకుపరిపాటైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు సభలో కేంద్రమంత్రిఅమిత్ షాతోపాటు బిజెపి నాయకులందరూ మాయ మాటలు చెప్పి ప్రజల చెవ్వుల్లోపువ్వులు పెట్టే ప్రయత్నం చేశారన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఏమి చేసిందనేది చెప్పని అమిత్ షా తన ప్రసంగంలో కెసిఆర్ పాలనపై అబద్దాలు , ఆధార రహితఆరోపణలు చేయడాన్ని ఘాటుగా స్పందిం చారు. గత ఎనిమిదేళ్ళ పాలనలో తానుఏమి చేసేందేమిటో మునుగోడు సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ధైర్యంగా చెప్పగలిగారన్నారు. మునుగోడు ఉపఎన్నికతర్వాత తెలంగాణబిజేపి అడ్రస్సు గల్లంతు కావడం తథ్యమని ఆయన తెలియజేశారు. మునుగోడు గెలుపు తెలంగాణ మార్పుకు నాంది అంటూ బిజేపీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని దామోదర్ తీవ్రంగా ఆక్షేపించారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయాల్లోను ఇలాగే దుష్ప్రచారం చేసిన బిజేపి నాయకులుఆ రెండు నియోజకవర్గాలఏ మార్పు తీసుకువచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాయమాటలను నమ్మి ఓట్లు వేసిన అక్కడిఓటర్లకు బిజేపి నాయకుల నిజ స్వరూపం తెలిసిజ్ఞానోదయం కలిగిందన్నారు. మునుగోడులో ఎన్నిమాయ మాటలు చెప్పిజిమ్మిక్కులు చేసిన అక్కడిప్రజలుబిజేపిమోసాలకు చరమగీతం పాడడం ఖాయమని దామోదర్ జోస్యంచెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసినఒక పైసా కూడా నిధులు అందించని కేంద్రం ప్రజలకు చెప్పడానికి ఏమి లేక కెసిఆర్ పాలనపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని కోట్లాది మందికిఎప్పటికప్పుడు సాయమందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల హృదయాలలో ఎప్పటికే నిలిచే ఉంటారన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038